జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 27 మార్చి 2026
www.prajajyothinews.com
పేజీలు :10

# రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ సిస్టమ్

**-ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**-తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య.**



తాండూరు మార్చ్ 26 ప్రజా జ్యోతి:- రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డిఫెన్సివ్ డ్రైవింగ్ సిస్టమ్ ను అమ్ములు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసిందని తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు



## ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణకు వ్యతిరేకంగా

# రైతుల ఆందోళన

**- పరిగి బస్టాండ్ వద్ద ఉద్రిక్తత**

పరిగి, మార్చి 26 (ప్రజా జ్యోతి): పరిగి నియోజకవర్గంలోని రాపోల్, కాడ్లప ూర్ గ్రామాలకు చెందిన రైతులు ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణకు వ్యతిరేకంగా గురువారం పరిగి బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో 1200 ఎకరాల సాగుభూమిని స్వా ధీనం చేసుకో వద్దంటూ రైతులు నిరసన వ్యక్తం చేశారు.పంటలు పండే తమ భూములను తీసుకోవద్దని రైతులు పోలీసులను వేడు కుంటూ కాళ్లపై పడిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్న, మహిళలను కూడా పట్టించుకోకుండా పోలీసులు తోసి వేశారని రైతులు ఆరోపించారు.భూసేకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు.



# వర్షాకాలం సన్నద్ధతపై పోలీస్, జీహెచ్ఎంసీ సమన్వయ సమావేశం



**- నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు**

హిమాయత్ నగర్, మార్చి26(ప్రజాజ్యోతి) : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు పోలీస్, జీహెచ్ఎంసీ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఐపీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఐఏఎస్ ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించిన అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. వర్షాలు మొదలైన తర్వాత కాకుండా, ఇప్పటి నుంచే యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ పూడికతీత, పైప్‌లైన్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.

# 127 మద్యం బాటిల్ల పట్టివేత.

**- 111.5 లీటర్ల మద్యం స్వాధీనం**

**శేరిలింగంపల్లి,మార్చ్ 26 (ప్రజాజ్యోతి):** గోవా నుంచి విమానాల్లో డ్యూటీ పెయిడ్ లిక్కర్ను ఎయిర్పోర్టు ద్వారా తీసుకు వస్తున్నారనే సమాచారం మేరకు ఎస్టిఎఫ్ ఏ టీం అంజిరెడ్డి బృందం కలిసి ఎయిర్పోర్టుకు సమీపంలో ఉన్న పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలను నిర్వహించారు.ఈ తనిఖీల్లో 127 మద్యం బాటిల్ లు స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్నమధ్యం 111.5 లీడర్లుగా ఉంటుందని అంచనా వేశారు.పట్టుకున్న మద్యంపై రెండు కేసులు నమోదు చేశారు.





# జిల్లాలో అక్షరాస్యత పెంపు లక్ష్యంగా ఉల్లాస్ అమ్మకు అక్షరమాల

**- మార్చి 29న ఎంపిక చేసిన కేంద్రాలలో పరీక్షలు**

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

# రాజేంద్రనగర్ నియోజకవర్గం 3 కమిషనరేట్లో చేర్చడంపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చర్చ

- రాజేంద్రనగర్ నియోజకవర్గం మూడు కమిషనరేట్లలో చేర్చడం వల్ల పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు
- స్థానిక ఎమ్మెల్యే సమాచారం లేకుండా ఎలా విభజించారు
- సైబరాబాద్ లేదా ఫ్యూచర్ సిటీలోనైనా ఒకే దాంట్లో నియోజకవర్గం ఉండేలా చూడాలి
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, మార్చి 26 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గం మూడు కమిషనరేట్లలో చేర్చడం వల్ల పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్, హైదరాబాద్ మరియు ఫ్యూచర్ సిటీ లుగా మూడు వేర్వేరు విభాగాలుగా విభజించడంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.
పాలనాపరమైన ఇబ్బందులు, నియోజకవర్గం మూడు వేర్వేరు కమిషనరేట్లు/పరిధుల కిందకు రావడం వల్ల సామాన్య ప్రజలు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. కనీసం స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా, అభిప్రాయం తీసుకోకుండా ఎలా మూడు కమిషనరేట్ పరిధిలోకి మారుస్తారంటూ ప్రశ్నించారు. ఒకే నియోజకవర్గం వేర్వేరు జోన్లలో ఉండటం వల్ల అభివృద్ధి పనులు మరియు పోలీసు యంత్రాంగం మధ్య సమన్వయం లోపిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని పూర్తిగా సైబరాబాద్ లేదా ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే కమిషనరేట్ కింద ఉంచాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ విభజనను సరిదిద్ది, పరిపాలనను క్రమబద్ధీకరించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# నర్కుడలో కుంటలను కూల్చి రోడ్డు ఎలా వేస్తారు

- గ్రామంలో ఉన్న మూడు కుంటలను కాపాడాలి
- కుంటలు పోతే 100 మత్స్యకార కుటుంబాలు రోడ్డున పడతాయి
- మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరింకల నరసింహ
- కుంటలను రేడియల్ రోడ్డు రింగ్ రోడ్డు బారి నుండి కాపాడాలని ఆర్డీవో వెంకట్ రెడ్డికి మత్స్య కార్మిక సంఘం నాయకులు వినతి



**రాజేంద్రనగర్, మార్చి 26 (ప్రజా జ్యోతి)** నర్కుడలో కుంటలను కూల్చి రోడ్డు ఎలా వేస్తారని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోరింకల నరసింహ ప్రశ్నించారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో రేడియల్ రోడ్డుపై భూ సేకరణ విషయంలో ప్లాట్లు భూబాధితులకు భూమి సేకరించడానికి బాధితులతో గ్రామ సమావేశం జరిపించడానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి హాజరయ్యారు. నర్కుడ గ్రామంలో ఉన్న ఈగవాణి కుంట, మంగరాశీ కుంట, కుమ్మరి కుంటలు ఉన్నాయి. ఈకుంటలను రేడియల్ రోడ్డు రింగ్ రోడ్డు బారి నుండి కాపాడాలని ఆర్డీవో వెంకట్ రెడ్డికి మత్స్య కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహమాట్లాడుతూ ఈ రోడ్డు వెళ్తున్న మధ్యలో నర్కుడలో మూడు కుంటలు ఈడిగ వాణి కుంట 108 సర్వే నెంబర్, మంగరాశి కుంట 415 సర్వేనెంబర్, కుమ్మరి కుంట 342 సర్వే నంబర్ల మీదుగా కొత్తగా ఏర్పాటు చేసే రేడియల్ రింగ్ రోడ్డు పోతుంది. సుమారుగా 100 సంవత్సరాల నుండి తాతల ముత్తాతలు చేపలు పట్టుకొని 100 కుటుంబాలు ఇక్కడ జీవించేవారు. ఇలాంటి కుంటలను ఇప్పుడు రేడియల్ రోడ్డు పేరుతో మూడు కుంటలను గుంజు పోవడం జరుగుతుంది అన్నారు. ఒకవైపు ప్రభుత్వం చెరువుల కుంటల పై నిర్మాణం జరిగితే హైడ్రా పేరుతో కూల్చి వేస్తున్నారు. అలాంటి చట్టం ప్రభుత్వం తీసుకుంటున్న రోడ్డుపై కుంటలు చెరువులు అడ్డం వస్తే హైడ్రా అడ్డుపడదా అని ప్రశ్నించారు. ప్లాట్లు పోతున్నవారికి ప్లాటుకు ప్లాటు భూమి పోయినవారికి భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ నెరవేరని పక్షంలో ఎలాంటి ఉద్యమానికైనా ప్లాట్లు భూమి కోల్పోతున్న బాధితులు సిద్ధమవుతారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నీరటి మల్లేష్, మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రాజేష్ కన్నా అనిల్, నర్కుడ గ్రామ మత్స్య కార్మిక సంఘం సొసైటీ సభ్యులు జంగయ్య, సత్తయ్య, రాజు, శ్రీనివాస్, కుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# యం యం సి 9వ డివిజన్ మేడిపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా రోబో ఫ్యూజన్ ఫెస్ట్ ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంగతుర్తి





**ఉప్పల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి** ఎం ఎం సి 9వ డివిజన్ మేడిపల్లిలోని శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన రోబో ఫ్యూజన్ ఫెస్ట్ (=శీఎశీ ఖీబంఱశీఅ ఖీవర్) ఘనంగా జరిగింది. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) రోబోటిక్స్ రంగాల్లో పట్టు సాధించాలని వింగ్స్ ఆఫ్ ఇన్నోవేషన్ నినాదంతో విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడానికి శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ కార్యక్రమం అభినందనీయమని, ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థులను భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయని విద్యార్థులు తయారు చేసిన రకరకాల రోబోటిక్ మోడల్స్ తమను విశేషంగా ఆకట్టుకున్నాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ శంభోజు రమేష్ బాబు చైర్ పర్సన్ శంభోజు శ్రీలత అకాడమిక్ కోఆర్డినేటర్ విశాల్ ఇంచార్జి ఆశ్ర పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ల భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇవ్వాలి: ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, మార్చి 26 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ నగరంతో ఉత్తర తెలంగాణకు మెరుగైన అనుసంధానం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన, ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి, జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.

**భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి**

ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం తమ భూములను త్యాగం చేస్తున్న భూ నిర్వాసితులకు ప్రభుత్వం మెరుగైన పరిహారం అందించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ డిమాండ్ చేశారు.

**అపోహలు తొలగించాలి**

రోడ్ల విస్తరణపై సరైన సమాచారం లేక ప్రజలు అపోహలకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు భూ నిర్వాసితులతో సమావేశమై పూర్తి వివరాలు తెలియజేసి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.

**ప్రజల తరపున విజ్ఞప్తి**

కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి, మేడ్చల్ నియోజకవర్గాల ప్రజల తరపున గౌరవ స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్






**బోయిన్‌పల్లి, మార్చి 26 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్ పరిధిలోని రెజిమెంటల్ బజార్‌లో మదర్ థెరీసా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిర్రబోయిన సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయగా, ఆయన ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే గురువారం ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారులు, ప్రయాణీకులకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గత 15 ఏళ్లుగా శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఇలాంటి చలివేంద్రాలను విరివిగా ఏర్పాటు చేస్తున్నానని చెప్పారు. దీనిని ఆదర్శంగా తీసుకుని సంతోష్ యాదవ్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో అందరూ స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ చైర్మన్‌లు అరవింద్ యాదవ్, గౌరీ శంకర్, వెంకట్రాజు, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్, నందికంటి రవి, నర్సింగరావు, బాబూరావు, అజయ్ కుమార్, మాలతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# పునర్నిర్మించిన పార్క్‌ను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్‌పల్లి, మార్చి 26.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు--5లోని శ్రీపురి కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పునర్నిర్మించిన పార్క్‌ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం ప్రారంభించారు. కాలనీ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, స్థానికులతో కలిసి పార్క్‌ను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వసతులతో పార్క్‌ను పునర్నిర్మించడం కాలనీ వాసులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. నేటి వేగవంతమైన జీవితంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని, "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. పార్క్ అభివృద్ధికి కృషి చేసిన కాలనీ వాసులను ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు శ్రీమతి భానుక నర్మద మల్లికార్జున్, కాలనీ ప్రెసిడెంట్ రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ మధు, కోశాధికారి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దాల నరసింహ, రేపాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# చిన్నారులే...ఉపాధ్యాయులైన వేళ



**తలకొండపల్లి మార్చ్26 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ శాంతి రేఖ,గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి సిడిపీఓ శాంతిరేఖ మాట్లాడుతూ..స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా చిన్నారులు చూడముచ్చటగా తయారు అయ్యారని వారిని చూస్తుంటే ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ముఖ్యమైనవని వారు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు పోషకాహారం,ప్రాథమిక విద్య మరియు ఆరోగ్య అవగాహన అందించడం ద్వారా వారి భవిష్యత్తును బలోపేతం చేయడమే అంగన్వాడీ కేంద్రాల లక్ష్యమని వారు పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ..మొట్టమొదటిగా చిన్నారులు అంగన్వాడి కేంద్రాల్లోనే అభ్యాసిస్తారని పిల్లల భవిష్యత్తు అంగన్వాడి టీచర్లదే బాధ్యత ఉందని అన్నారు. చిన్నారుల భవిష్యత్తుకు మొదటి మెట్టు అంగన్వాడి కేంద్రం నుండే అభ్యాసం ప్రారంభం అవుతుందని తెలిపారు. చిన్నారులు ఆనందోత్సాహాలు,కోలహాలతో సామాజిక వేడుకలు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. అంగన్‌వాడీ సిబ్బంది చిన్నారులకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పావని,కబీర్ అంగన్వాడి ఉపాధ్యాయులు మాధు పద్మ,పోగుల లక్ష్మీదేవి,ఆయాలు మీసాల సునీత,కాకి నాగమణి,చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు..



# భగత్ సింగ్ నగర్ కాలనీ లో ప్రభుత్వమే సర్వే చేసి స్థలాన్ని పంచండి





**ఉప్పల మార్చ్ 26 ప్రజా జ్యోతి** ప్రభుత్వమే భగత్ సింగ్ నగర్ కాలనీ స్థలాన్ని సర్వే చేసి పేద ప్రజలకు 60 గజాలు చొప్పున పంచాలి ఉమా మహేష్ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బోడుప్పల్ సర్కిల్ పరిధిలో 10వ డివిజన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో సర్వే చేసి స్థలాన్ని పేదలకు పంచాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల తాసిల్దార్ కృష్ణ చైతన్య కు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ హాజరు అయి తాసిల్దార్ కు పూర్తిగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ 10వ డివిజన్ పరిధిలోని సర్వే.నెం=48 భగత్ సింగ్ నగర్ కాలనీ లో కొంత మంది వ్యక్తులు ప్రైవేట్ సర్వేయర్ తీసుకువచ్చి వాళ్లంతాలా వాళ్లుగా ప్రభుత్వ భూమి కోల్చుకునే ప్రమాదం ఉన్నది. దీనివలన కొంత మంది పట్టాలు రాని వారికి ఇబ్బందికరంగా ఉన్నది. అది రాజకీయంగా కొంత మందికి ఉపయోగ పడుతుంది కొంతమందికి ఇబ్బందికరంగా మారుతుంది. గతంలో మేము మీకు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడం వలన కోర్టు పేరుతో 3000 రూ సర్వేయర్ పేరుతో ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసే ప్రమాదము ఉన్నది జీవో నెంబర్ =58 ,ప్రకారం ఏ వ్యక్తికి కూడా పట్టాలో 80 గజాల కంటే మించి ఉండకూడదు కానీ గతంలో మీరు జారీ చేసిన పట్టాలు ఒకరికీ 120 గజాలు కొంతమందికి 118,116 ఇలా పట్టాలు వచ్చినాయి కాబట్టి దీనిని వెంటనే సరిదిద్ది పట్టాలు రాని వారికి పట్టాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. గతంలో మేము వినతిపత్రం ఇచ్చిన మీరు పట్టించు కోకపోవడం వలన నేడు ఈ సమస్య జటిలమవుతున్నది. పేద ప్రజలు పట్టాలు రానివారు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇప్పటికైనా మీరు వెంటనే ఈ ప్రాంతాన్ని సందర్శించి సర్వే చేయకూడదని ప్రభుత్వమే చేస్తుందని హామీ ఇవ్వవలసింది గా కోరుతున్నాము ప్రజలు ఇబ్బందులు పడకుండా మీరే బాధ్యత తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ నుండి మిమ్మల్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు విపి బాలరాజ్ మేడివల్లి మండల కౌన్సిల్ సభ్యులు సిహెచ్ మాధవి, జి నాగరాజు, కే ప్రమీల, కే మహాలక్ష్మి, భూతం ఐలయ్య, బాపురాజు, రమాతార, నర్సమ్మ, ఆండాలు, ఇస్తారి, సరిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగానే చూస్తాం

**రేడియల్ రింగ్ రోడ్డు పనులకు ప్రతి ఒక్కరు సహకరించాలి**
**రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి**
**రేడియల్ రింగ్ రోడ్ భూసేకరణ సందర్భంగా**
**శంషాబాద్,కొత్వాల్ గూడ,నర్కుడలో గ్రామసభలు**
**గ్రామసభలలో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి, శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్**



**రాజేంద్రనగర్, మార్చి 26 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగానే చూస్తాం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్వాల్ గూడ నుండి కొడంగల్ వరకు ఏర్పాటు చేసే రేడియల్ రింగురోడ్ పనులకు సంబంధించి భూ సేకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కడ,కొత్వాల్ గూడ,శంషాబాద్ లలో గ్రామాలలో శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలకు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రేడియల్ రింగ్ రోడ్డు వెళ్లే ప్రాంతంలో రైతులకు సంబంధించిన భూములు ప్లాట్లు కోల్పోయే వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయాన్ని సకాలంలో అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తామన్నారు. రైతులు గ్రామ పెద్దలు లేవనెత్తిన అంశాలను పై అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోదని, సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా న్యాయమే జరుగుతుందన్నారు. అభివృద్ధిలో భాగమే రోడ్ల ఏర్పాటు అన్నారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ, మహిపాల్ రెడ్డి, హెచ్ఎండిఏ అధికారులు,నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, రైతులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పీడిత ప్రజల గొంతుక సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ ధర్మబిక్షం

**- తెలంగాణ కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్**

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 26 (ప్రజాజ్యోతి)** ప్రజలే జీవితం జీవితమే ప్రజలుగా ఆజన్మాంతం పీడిత ప్రజల గొంతుకగా పని చేసిన మహనీయుడు బొమ్మగాని ధర్మభిక్షం అని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ అన్నారు. కల్లుగీత కార్మికుల హక్కులు, వృత్తిరక్షణకు అవిశ్రాంత పోరాటం చేశారని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,పార్లమెంటు మాజీ సభ్యుడు బొమ్మగాని ధర్మబిక్షం15వ వర్ధంతి కార్యక్రమం హయత్ నగర్ లో గల దయా ఓల్డేజ్ హోంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దయ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు మానస ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో నిజాం రాచరికం అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టి, తుది శ్వాస వరకు ప్రజలకోసం పని చేశారని పేర్కొన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత ధర్మనిరతికి నిలువెత్తు రూపం ధర్మభిక్షం అని తెలిపారు. సమాజహితం కోసం పని చేసే వారికి ఆయన ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తారని రవి కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సుంకరి మల్లేషు గౌడ్,గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ మాజీ అధ్యక్షులు కారింగు బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ చెర్కు లింగం గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు నాగరాజు గౌడ్, జనగం శ్రీనివాస్ గౌడ్,బీజేపి నాయకుడు మాదగోని నరేందర్,జనగాం పాండు తదితరులు పాల్గొన్నారు.



# విలువలతో కూడిన విద్యతోనే భవిష్యత్

**- మండల విద్యాధికారి పురందాస్**

**- పల్లవి కిడ్స్ స్కూల్లో ఘనంగా వాసుదేవ కుటుంబకం**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి**







**చేవెళ్ల మార్చి 26(ప్రజా జ్యోతి):** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువల బోధన ఎంతో అవసరమని చేవెళ్ల మండల విద్యాధికారి ఎల్. పురం దాస్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పల్లవి కిడ్స్ స్కూల్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన "వాసుదేవ కుటుంబకం" కార్యక్రమంలో మండల విద్యాధికారి పురం దాస్ మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురం దాస్ మాట్లాడుతూ.. పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి పల్లవి కిడ్స్ స్కూల్ కృషి అభినందనీయమని అన్నారు. చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో పాఠశాలల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడలు, కళలు, సాంకేతిక రంగాల్లోనూ అవగాహన కల్పించాలని సూచించారు. పల్లవి కిడ్స్ స్కూల్ అనుసరిస్తున్న బోధనా విధానాలు, క్రమశిక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. "వాసుదేవ కుటుంబకం" వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మంచి ఆలోచనలు, సామాజిక బాధ్యత పెంపొందిస్తాయని అన్నారు. పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రులు కూడా కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బరీరా ఖాతూన్, కరస్పాండెంట్ శ్రీకాంత్, డైరెక్టర్ క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు శ్రీ సీతరామ కళ్యాణ మహోత్సవ ఆహ్వానం

**మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్**



**ఎల్బీనగర్, (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కర్మన్ ఘాట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్ ఎమ్మా బాషా, పల్లెల నర్సింహా రెడ్డి తదితరులు కలిసి ఆహ్వానిచ్చారు. అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యుత్ కార్మికుల డిమాండ్లు తీర్చాలి

**- సమాన వేతనం, హక్కుల కోసం జేఏసీ గళం**



**చేవెళ్ల, మార్చి 26(ప్రజా జ్యోతి):** విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీఏసీ జేఏసీ) డిమాండ్ చేసింది. రాష్ట్ర విద్యుత్ జేఏసీ పిలుపు మేరకు గురువారం ఇబ్రహీం బాగ్ డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్సిబి నిబంధనలు వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని కోరారు. అలాగే మీటర్ రీడింగ్ కార్మికులకు జీఓ నం. 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్‌లుగా గుర్తించాలని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం: జంపన ప్రతాప్

**- ఉచిత వైద్య శబరి ప్రారంభిస్తున్న జంపన ప్రతాప్**



**బోయిన్ పల్లి,మార్చి 26.(ప్రజా జ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి, సంజీవయ్య నగర్ కాలనీ నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం సమాజానికి ఎంతో ఉపయోగకరమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పేర్కొన్నారు. న్యూ బోయిన్‌పల్లి సంజీవయ్య నగర్ కాలనీలో రాఘవేంద్ర హాస్పిటల్ మరియు లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో, టి ఎమ్మార్పీఎస్ నాయకుడు, సోషల్ వర్కర్ రామారావు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, సంజీవయ్య నగర్ వంటి ప్రాంతాల్లో అనేక నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నాయని, వారికి ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప సేవ అని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించాలని ఆయన సూచించారు. రాఘవేంద్ర హాస్పిటల్ తక్కువ ఖర్చుతో వైద్యం అందించడం, లయన్స్ క్లబ్ అవసరమైన వారికి కంటి అద్దాలు శస్త్రచికిత్సలు చేయించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన రామారావును యువత ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర హాస్పిటల్ సిబ్బంది శరణ్, లయన్స్ క్లబ్ సభ్యుడు ఆర్భాస్ ఖాన్, స్థానికులు లడ్డు, వార్ధారాణి, వరప్రసాద్, అశోక్ కుమార్, యాదవరావు, గోమతి, ప్రభుగుప్తా, దానరాజు, చందు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీపురి కాలనీలో పునర్నిర్మిత పార్క్ ప్రారంభం



**బోయిన్ పల్లి, మార్చ్ 26. ప్రజా జ్యోతి:** కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 5వ వార్డ్ శ్రీపురి కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పునర్నిర్మించిన పార్క్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ మరియు స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ, పార్క్ అభివృద్ధి కోసం కృషి చేసిన కాలనీ వాసులను మనస్ఫూర్తిగా అభినందించారు. రాబోయే రోజుల్లో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో కాలనీలో మరిన్ని కొత్త పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు, కాలనీలో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిప్పల అశోక్, ఉపేందర్, విజయరామరాజు, ప్రకాష్, కాలనీ ప్రెసిడెంట్ రాజేశ్వర్, మధు, ప్రవీణ్ మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



# జీహెచ్ఎంసీ 118 శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా కోలన్ ప్రదీప్ రెడ్డి నియామకం

**- శంషాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

**-బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, మార్చి 26 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ 118 డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షునిగా శంషాబాద్ కు చెందిన కొలన్ ప్రదీప్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ డివిజన్ అభివృద్ధి కోసం పార్టీ బలపడే విధంగా కోలన్ ప్రదీప్ రెడ్డి కృషి చేస్తారని నాకు పూర్తి నమ్మకం ఉందని, పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని కోరుకుంటున్నాను. ఇలాంటి యువ నాయకత్వంతో పార్టీ మరింత బలపడుతూ ప్రజలకు చేరువవుతుందని ఆశిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన సబిత ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. పార్టీ బలోపేతానికి, ప్రజలకు సేవ చేయడానికి నా వంతు కృషి పూర్తి స్థాయిలో చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మురళీధర్ రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాంచర్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, కొనమొల శ్రీనివాస్,జిల్లా నాయకులు రాజేందర్,వెంకట్ రెడ్డి, దీప మల్లేష్, చక్రధర్ రెడ్డి,శంకర్ రెడ్డి, నరేందర్,హన్మంత్ ముదిరాజ్, చెక్కల చంద్రశేఖర్, యుగేందర్ రెడ్డి,గుంటి చరణ్, పవిత్ర సాగర్,రఘు రెడ్డి,టీ గౌస్ పాషా, పెట్రోల్ సాయి గౌడ్, మహేష్ యాదవ్,షేక్ మహమూద్,మంచర్ల కిట్టు,బి,ఉదయ్ కిరణ్,కత్తుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే గారికి ఆహ్వానం

**ఈవో లావణ్య**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో నేడు 27, శుక్రవారము శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవమునకు హాజరు కావలసినదిగా తెలంగాణ ఐ.టి. శాఖామాత్యులు మరియు రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని ఆహ్వానించడం జరిగింది. అలాగే ఎల్బీనగర్ స్థానిక శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారిని కూడా కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవానికి ఆహ్వానించడం జరిగినది. కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి యన్. లావణ్య, ధర్మకర్తలు దిండు ప్రవీన్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, జునుంపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, పూల నాగరాజు, శ్రీమతి కె. కవిత, నారాయణ్ దుర్గా రెడ్డి మరియు ఆలయ వేద పండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద దివ్యాంగునికి నిత్యావసర సరుకులు పంపిణి

**- మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు**




**ఉప్పల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి** రవి అనే దివ్యాంగుడు మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు ను సహాయం కోరగా తక్షణమే స్పందించి దివ్యాంగునికి నిత్యావసర సరుకులను వారికి ఇవ్వటం జరిగింది దివ్యాంగుడు మాజీ కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు రామంతాపూర్ డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు గంధం ఫౌండేషన్ ద్వార ఎన్నో మంచి పనులు చూస్తున్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఉప కమీషనర్ చాముండేశ్వరి**



**కూకట్ పల్లి, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** పరిసిరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లో బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తో కలసి పర్యటించిన చాముండేశ్వరి నిత్యం ఇంట్లో పేరుకుపోతున్న చెత్తను, చెత్త తరలించే కార్మికుల రిక్షాల్లో మాత్రమే వేయాలని సూచించారు. రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తూ పారిశుధ్య సమస్యకు కరణమవుతున్న వారిని గుర్తించి వారిపట్ల చర్యలు, అదే విధంగా భారీ జరిమానా విధిస్తామని ఉప కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో నేతలు హన్మంత్ రావు, ఎస్ఆర్పి చైతన్య, రాములు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- సర్పంచ్ మస్కు అనిత శరణం**

**- ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ప్రారంభించిన సర్పంచ్**

**- మొత్తం 452 మందికి ఉచిత వైద్య ఆరోగ్య సేవలు**



**యాచారం, మార్చి 26 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో తెలంగాణ ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని సర్పంచ్ మస్కు అనిత శరణం వైద్యాధికారులు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకే ప్రభుత్వం ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన, మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జనరల్ మెడిసిన్లో 63, ప్రసూతి విభాగంలో 92, కంటి వ్యాధులు విభాగంలో 112, 18 ఏళ్ల పిల్లల విభాగంలో 20, ఎముకలు, కండరాల విభాగంలో 127, దంత విభాగంలో 38 మందికి మొత్తం 452 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారులు చెప్పారు. శిబిరంలో అవసరమైన పరీక్షలు నిర్వహించి పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగ కృష్ణ, వార్డు సభ్యులు, వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, నవీన్ కుమార్, సిహెచ్ఓ సుందరి, హెచ్ఇఓ ఆనందరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరు వాహనాలు నడపాలి

**-శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం**

**- శంషాబాద్ లోని రిలయన్స్ మార్ట్ వద్ద 3వ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమం**

**- వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, సిఐ ప్రమోద్ కుమార్**




**రాజేంద్రనగర్, మార్చి 26 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని శంషాబాద్ ట్రాఫిక్ ఎసిపి నాగభూషణం పేర్కొన్నారు. 3వ విడత అరైవ్ ఒ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని రిలయన్స్ మార్ట్ వద్ద ట్రాఫిక్ నిబంధనలపై శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం, సిఐ ప్రమోద్ కుమార్ ద్విచక్ర వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ప్రమాద సమయంలో హెల్మెట్ ఉండడం వల్ల ప్రాణాలను రక్షించుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహనాన్ని నడపాలన్నారు. ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు ముందు వస్తున్న వాహనాలను గమనించి వాహనాలు నడపాలని, రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే జరిమానా తప్పదన్నారు. టాపిక్ నిబంధనలు ఎవరు అతిక్రమించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ అనిల్ గౌడ్, ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి మోడల్ స్కూల్ వారి వార్షికోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్ మార్చి 26 ప్రజా జ్యోతి** ఉప్పల్ శాంతి నగర్ లో శ్రీ సాయి మోడల్ స్కూల్ వారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ వెంకట్ రావు డైరెక్టర్ దేవి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు నాట్యం, పాటలు, డ్రామా కార్యక్రమాలతో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, "పాఠశాల పిల్లల యొక్క సృజనాత్మకతను ప్రోత్సహించే వేదికగా నిలుస్తుంది. ప్రతి కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తుంది, వారిలో నాణ్యమైన మానవీయ విలువలను పెంపొందిస్తుంది. వారి అభివృద్ధి కోసం ఎటువంటి కార్యక్రమాలు జరగడం ఎంతో అవసరం" అని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ జాన్ గణేష్ రాజేశ్వరి దేవి రజిని లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, అలుగుల భాస్కర్, మోహన్ నాయక్, గణేష్, స్థానికులు, టీచర్లు, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లిటిల్ విల్లే ప్రీ స్కూల్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**-సీతారాముల వేషధారణలో అలరించిన చిన్నారులు**

**కూకట్ పల్లి, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి ఈనాడు కాలనీలోని లిటిల్ విల్లే ప్రీ స్కూల్ లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పాఠశాల విద్యార్థులు శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, హనుమంతుని వేషధారణలో వచ్చి అందరినీ ముగ్ధులను చేశారు. చిన్నారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు రామాయణంలోని ఘట్టాలను ప్రదర్శించడంతో పాటు, భక్తి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేసి సందడి చేశారు. వేడుకల అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు శ్రీరామనవమి ప్రత్యేక పానకం, వడపప్పు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ పండుగలు మన జీవనశైలిలో భాగమని, చిన్నతనం నుంచే పిల్లలకు మన పురాణాల గురించి, రాముని ఆదర్శాల గురించి తెలియజేయడమే ఈ వేడుక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాచారం లో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### - ముఖ్యఅతిథి గా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి** చలివేంద్రం ని ఏర్పాటు చేసిన నాచారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసునూరి ప్రకాష్ రెడ్డి వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని పరమేశ్వర్ రెడ్డి అన్నారుఉప్పల్ నియోజకవర్గం హెచ్ఎంటి నాచారం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి ప్రకాష్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రం ని పరమేశ్వర్ రెడ్డి ప్రారంచారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ప్రకాష్ రెడ్డి ని అభినందిస్తున్నట్లు చెప్పారు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. నాచారం ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్, జి కృష్ణ రెడ్డి, కాప్రా సాయి, మహేష్ యాదవ్, ఎం శ్రీనివాస్ రెడ్డి, రమేష్, అశ్వత్థామ రెడ్డి, భువన గౌడ్, సునీల్ రెడ్డి, యూసుఫ్, కృష్ణ యాదవ్, నర్సింగ్ రావు, సుధాకర్ రెడ్డి, షరీఫుద్దీన్, ఫిరోజ్, రేవంత్, షాహిద్, పాషా, నరేష్, చి. నరేష్, రఘు, కృపాకర్, రాజేష్, శశి, బాల్‌రాజ్, శ్రీనివాస్ రెడ్డిఉమ, సునీత, సుష్మిత, మమత, విజయమ్మ, యాస్మీన్ పాల్గొన్నారు

# చిల్కానగర్ డివిజన్లోని 1 కోటి రూపాయలతో అజమాత్ నగర్ కల్వర్టు పనులు పూర్తి

### - మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**ఉప్పల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో ఇరిగేషన్ నాలా పై 1 కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టు పనులు పూర్తయ్యాయని రెండు మూడు రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పూర్తయిన కల్వర్టు పనులను పర్యవేక్షిస్తూ కల్వర్టు నుండి కిందికి దిగే సిసి రోడ్డు పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి ఆదేశిస్తూ జిహెచ్ఎంసి అధికారులను కూడా సిసి రోడ్డు పనులను తోరతగతిన పూర్తయ్యే విధంగా మరియు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా మాట్లాడుతూ... ఈ కల్వర్టు నిర్మాణం వలన సికింద్రాబాద్ వైపు నుండి కళ్యాణ్ పూరి మీదుగా చిల్కానగర్ మరియు బోడుప్పల్ వెళ్లే ప్రజలకు కాలనీ ప్రజలకు ఎంతో వెసులుబాటు కలుగు తుందని ఆ ఉద్దేశంతోటే ఈ కల్వర్టు పనులను పూర్తి చేశామని అన్నారు కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్కి ఇన్స్పెక్టర్ కేదార్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణగౌడ్, బంటి గౌడ్, శ్యామ్, ఆజాద్, శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అతిశేష్‌రాథోడ్, విశాతట్ ఎన్క్లేవ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, గోపాల్ రావు, హనుమంతు రావు , దామోదర్, శ్రీనివాస్ రెడ్డి, మొదలగువారు పాల్గొన్నారు

# జలమండలి ఈడి పంకజను కలిసిన మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



**ఉప్పల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి ఈ డి పంకజ తో నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సైనిక్ పూరి లోని కార్యాలయంలో కలిసి నాచారం డివిజన్ భూగర్భ డ్రైనేజీ మంచినీటి సమస్యలపై చర్చించడం జరిగింది. ప్రధానంగా కార్పోరేటర్ గా ఉన్న సమయంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయించిన చాలా పనులు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించడం లేదని అలాగే కార్పోరేటర్లకు గత కౌన్సిల్ ఇచ్చిన కోటి రూపాయల బడ్జెట్ లో నుంచి 20 లక్షల రూపాయల నిధులు జలమండలికి ప్రతిపాదనలు పంపిన ఇప్పటివరకు మంజూరు కాలేదని తెలియజేశారు శ్రీ రాఘవేంద్ర నగర్ లో మంచినీటి పైపు లైను 8 అడుగుల లోపల ఉండటంతో కొత్త పైప్ లైన్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని పైప్ లైన్ వల్ల మంజూరైన రోడ్డు వేయలేకపోతున్నామని తక్షణమే మంచినీటి పైప్లైన్ పనులు ప్రారంభించాలని కోరారుకావున తక్షణమే మంజూరైన పనులను ప్రారంభించాలని అలాగే కార్పొరేటర్ బడ్జెట్ 20 లక్షల రూపాయలు కూడా మంజూరు చేసి పనులు ప్రారంభించాలని మాజీ కార్పొరేటర్ కోరారు. సానుకూలంగా స్పందించిన జలమండలి ఈ డి పంకజ త్వరితగతిన పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# ఇళ్ల మధ్యలో విద్యుత్ స్థంబాలు.. ప్రజలకు ప్రమాదం!

### - 14 వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్

### - విద్యుత్ స్తంభాలు తొలగించాలని ఏఈకి వినతి

**చేవెళ్ల, మార్చి 26 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో విద్యుత్ స్థంబాల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఏఈకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులో పలు ఇళ్ల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న పాత ఇనుప స్థంబాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త స్థంబాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ పరిసరాల్లో సరైన లైటింగ్ లేక విద్యార్థులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్కూల్ చుట్టూ కొత్తగా విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేసి, వైరింగ్‌తో పాటు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల భద్రత దృష్ట్యా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.



# యాచారం రానున్న మందకృష్ణ మాదిగ

### - ఈనెల 29న మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ



**యాచారం, మార్చి 26 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అ నాయకులు. గురువారం సమావేశం నిర్వహించారు. ఈనెల 29న చౌదర్పల్లి లో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహాల ఆవిష్కరణ ఉంటుందని చెప్పారు. కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా రానున్నట్లు చెప్పారు. మేధావులు, అంబేడ్కర్ వాదులు, బహుజన మేధావులు, అభిమానులతో పాటు ఆయా గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మూలి మహేష్, అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, చింతుల్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్పోర్ట్ పిఎస్ పరిధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లు గుర్తించిన క్రైమ్ టీం పోలీసులు

### - 22 సెల్ ఫోన్లు గుర్తింపు, స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల విలువ 6.50 లక్షలు

### - యజమానులకు సెల్ ఫోన్లు అప్పగించిన శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్



**రాజేంద్రనగర్, మార్చి 26 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఫిర్యాదు చేయడంతో క్రైమ్ టీం పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసి మొత్తం 22 ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు ఈ 22 ఫోన్ల విలువ సుమారు 6.50 లక్షలు ఉంటుందని తెలిపారు. సెల్ ఫోన్లను శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్, సీఐ పవన్ కుమార్,ఆర్జీఐఏ సిఐ సంజీవ్ తో కలిసి సెల్ఫోన్ యజమానులకు అందజేశారు. దీంతో తమ ఫోన్లు తిరిగి తమకు అందించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిషన్, క్రైమ్ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.. ఆచూకీ కోసం పోలీసుల ఆరా



**బాలానగర్, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద గురువారం ఒక అజ్ఞాత వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మస్జీద్ రోడ్డు డివైడర్ సమీపంలో శవం పడి ఉందన్న సమాచారంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు, మృతుడి వయస్సు 45-50 ఏళ్ల మధ్య ఉంటుందని, అతను తెలుపు రంగు బనియన్ ధరించి ఉన్నాడని వెల్లడించారు. పంచనామా అనంతరం మృతదేహాన్నిగాంధీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, మృతుడిని గుర్తించిన వారు వెంటనే 8712663209 లేదా 87126 63200 నెంబర్లను సంప్రదించాలని సీఐ నర్సింహా రాజు కోరారు.

# శ్రీ తుల్జాభవాని దేవాలయ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**- పంచాంగ కర్త బ్రహ్మశ్రీ గౌరీభట్ల రామకృష్ణ శర్మ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు**



**శేరిలింగంపల్లి,మార్చి 26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజాకవర్గం లోని తారానగర్ లో శ్రీ తుల్జాభవాణి దేవాలయానికి సంభందించిన తెలుగు సంవత్సరం 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురువారం పంచాంగ కర్త బ్రహ్మశ్రీ గౌరిబట్ల రామకృష్ణ శర్మ విచ్చేసి దేవాలయ ఈఓ.ఎం.సత్యచంద్రరెడ్డి, చైర్మన్ బీకేవి రాజశేఖర్ర రెడ్డి, ఆలయ పూజారి ప్రణీత్ శర్మ, ధర్మకర్తలు మారం శిరీషలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు రేణుక, పవన్ కుమార్, సత్యంలతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్యోధన బాబు జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి**



**కూకట్ పల్లి, మార్చి 26 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రామకృష్ణ నగర్ లో దుర్యోధన బాబు జన్మదిన సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బాబుతో కేకు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు సుమారు ఐదు సంవత్సరాల నుంచి కాలనీలో ఒక కార్మికుడిగా పని చేస్తూ అందరితో కలిసి మెలిసి ఎంతో సరదాగా ఉండే ఒక కార్మికుడు అయినటువంటి బాబు జన్మదిన జరుపుకోవడం ఎంతో సంతోషంగా సరదాగా ఉందని ఆయన అన్నారు. బాబు నిండు నూరేళ్లు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని బాబుకు అ-ష్ట ఐశ్వర్యాలు ఆరోగ్యంతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో జి ప్రసాద్, ఎస్ శ్రీధర్, సి కె రెడ్డి, సాయి, నాగేశ్వరరావు, తాండవ కృష్ణ, కృష్ణవేణి తదితరులు పాల్గొని దుర్యోధన బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 127 మద్యం బాటిల్ల పట్టివేత.

**- 111.5 లీటర్ల మద్యం స్వాధీనం**



**శేరిలింగంపల్లి,మార్చ్ 26 (ప్రజాజ్యోతి):** గోవా నుంచి విమానాల్లో డ్యూటీ పెయిడ్ లిక్కర్ను ఎయిర్పోర్టు ద్వారా తీసుకు వస్తున్నారనే సమాచారం మేరకు ఎస్టిఎఫ్ ఏ టీం అంజిరెడ్డి బృందం కలిసి ఎయిర్పోర్టుకు సమీపంలో ఉన్న పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో 127 మద్యం బాటిల్ లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్నమద్యం 111.5 లీడర్లుగా ఉంటుందని అంచనా వేశారు. పట్టుకున్న మద్యంపై రెండు కేసులు నమోదు చేశారు. మొదటి కేసులో 32 మద్యం బాటిళ్ల ను తీసుకువచ్చిన మునిగంటి వినోద్ కుమార్ వరంగల్ కి చెందిన వ్యక్తిగా గుర్తించి అతనిపై కేసు నమోదు చేశారు. మరో కేసులో 95 మద్యం బాటిల్లు ఢిల్లీ గోవా ప్రాంతాలకు చెందిన స్వాధీనం చేసుకున్నారు. 127 మద్యం బాటిళ్లను నిందితుని మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్టిఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ. రెండున్నర లక్షలు గా ఉంటుందని పోలీసులు అంచనా వేశారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ జి శ్రీజన ఐఏఎస్



**శేరిలింగంపల్లి,మార్చ్ 26 (ప్రజాజ్యోతి):** రివ్యూ మీటింగ్ శేరిలింగంపలి జోన్ మీటింగ్ హాల్ లో కమిషనర్ జి శ్రీజన ఐఏఎస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యంగా ఇంటి ఇంటి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి నేరుగా చెత్త తీసుకునే కార్యక్రమాన్ని ఇంకా విజయవంతం చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ లో భాగంగా ప్రతి షాపు యజమాని ఆటో డ్రైవర్ కు చెత్త ఇచ్చే విధంగా చేయాలని లేనిచో పెనాల్టీ విధించాలి అని నిర్ణయించారు మరియు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఇంజనీరింగ్ కి సంబంధించినటువంటి పలు సమస్యలపై కూడా మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు ప్రతి పనిని లోతుగా పర్యవేక్షించి అమలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జి శ్రీజన ఐఏఎస్ మాట్లాడుతూ... ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు. ఈ మీటింగ్ లో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఐఏఎస్ శేరిలింగంపలీ జోన్, అపూర్వ చౌహాన్ ఐఏఎస్ కూకట్పల్లి జోన్, అని జోన్స్ కి సంబంధించిన ఆల్ డిప్యూటీ కమిషనరులు, ఆల్ డి ఈ, పాల్గొన్నారు.

# పోటాపోటీగా ఆమనగల్ బార్ అసోషియేషన్ ఎన్నికలు

**- బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా అండేకార్ యాదిలాల్, విజయ్ కుమార్ గౌడ్ లు ఘన విజయం**



**తలకొండపల్లి/ఆమనగల్ మార్చ్26 (ప్రజాజ్యోతి):** ఆమనగల్ పట్టణ కేంద్రంలో గురువారం న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. న్యాయవాదుల ఎన్నికల ఆఫీసర్గా సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ఆమనగల్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో సభ్యత్వం పొందిన 26మంది న్యాయవాదులు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి అండేకార్ యాదిలాల్ మరియు దుద్దు ఆంజనేయులు పోటీలో ఉండగా ఆంజనేయులుపై అండేకార్ యాదిలాల్ ఘన విజయం సాధించారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి పదవికి ముక్తాల విజయ్ కుమార్ గౌడ్ మరియు ఏర్పుల రామకృష్ణ పోటీలో ఉండగా రామకృష్ణపై విజయ్ కుమార్ గౌడ్ ఘన





విజయం సాధించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఏ. శేఖర్, సంయుక్త కార్యదర్శిగా మధు గౌడ్, కోశాధికారిగా ఎగిరిశెట్టి మల్లేష్, గ్రంథాలయ కార్యదర్శిగా గణేష్ గౌడ్, క్రీడా కార్యదర్శిగా సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా దేవేందర్ గౌడ్, సర్దార్ నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండవసారి గెలుపొందిన అధ్యక్షులు అండేకర్ యాదిలాల్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ లను న్యాయవాదులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులుగా గెలుపొందిన అండేకార్ యాదిలాల్ మాట్లాడుతూ ఆమనగల్ బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం ప్రదాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే న్యాయవాదుల సంక్షేమం, సంఘు అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి జగన్, మల్లేష్ గౌడ్, జానకి రాములు, సూధకర్ రెడ్డిలతో పాటు న్యాయవాదులు తదితరులు ఉన్నారు..

# యెన్కెపల్లి అభివృద్ధి పనులు వేగవంతం

**- 11వ వార్డ్ కౌన్సిలర్ మద్యపాగ మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు**

**- బోనాల పండుగకు మైసమ్మ దేవాలయంలో ఏర్పాట్లు**



**మొయినాబాద్ : మార్చ్ 26 (ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. 11వ వార్డ్ కౌన్సిలర్ మద్యపాగ మహేష్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నారు. ప్రత్యేకంగా యెన్కెపల్లి మైసమ్మ దేవాలయం ఆవరణంలో ఏప్రిల్ నెలలో జరగనున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేపడుతున్నారు. దేవాలయం పరిసరాలను శుభ్రపరిచే పనులు, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీటి సదుపాయాలు, భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని భావించి, ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. భద్రతా చర్యలు, రహదారి మరమ్మత్తులు, కాల్వల శుభ్రత వంటి పనులు కూడా వేగవంతం చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మద్యపాగ మహేష్ మాట్లాడుతూ... యెన్కెపల్లి అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు కౌన్సిలర్ చేపడుతున్న పనులపై సంతోషం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# చాయి పే ములాకత్ ను ఏర్పాటుచేసిన ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర

**- ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరు శ్రీనివాస్**

**ఉప్పల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణింద్ర ఇంటికి వచ్చి చాయ్ పే ములక్కాత్ కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని సీనియర్ నాయకుల తోటి మాట ముచ్చట నిర్వహించడం అలాగే డివిజన్లోని పలు అంశాలపై చర్చించడం జరిగింది తదుపరి శీనన్న ను డివిజన్ అధ్యక్షులు ఫణింద్ర సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో శామీర్పేట్ ధర్మారెడ్డి ఉప్పుజీ బలవంత చారి చోలేటి బ్రహ్మచారి చిలుక నగర్ కంటెస్టెడ్ కార్పొంటర్ గోనె శ్రీకాంత్ ముదిరాజ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వల రమేష్ సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆడెపు రమేష్ శివ తదితరులు పాల్గొన్నారు



# కక్షిదారులకు రాజీయే రాజమార్గం

**-రేపు లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగ్గ కేసులను పరిష్కరించుకోవచ్చు**

**-జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్**

**శామీర్ పేట్, మార్చి 26, (ప్రజాజ్యోతి)** కక్షిదారులకు రాజీయే రాజమార్గం అని, లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగ్గ కేసులను పరిష్కరించుకోవచ్చని జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ సూచించారు. ఈ మేరకు జినోమ్ వ్యాలీ పోలీస్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గురువారం సీఐ గురువయ్య గౌడ్ మాట్లాడుతూ ఈనెల 28(రేపు) శనివారం మేడ్చల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని ఇరు వర్గాల పరస్పర అంగీకారంతో కేసులు పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్ అదాలత్ లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, చిన్నచిన్న పెట్టి కేసులు, ఇతర రాజీ పడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలని సూచించారు. కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ కుదిరేలా అవగాహన కల్పిస్తారని తెలిపారు. తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని భావించే వారు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుందని సీఐ గోపగాని గురువయ్య గౌడ్ పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నంబర్: 8712511290, లేదా 8712663689 లకు ఫోన్ చేయాల్సిందిగా కోరారు.



# పోటాపోటీగా ఆమనగల్ బార్ అసోషియేషన్ ఎన్నికలు

**- బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా అండేకార్ యాదిలాల్, విజయ్ కుమార్ గౌడ్‌లు ఘన విజయం**



**తలకొండపల్లి/ఆమనగల్ మార్చ్26 (ప్రజాజ్యోతి):** ఆమనగల్ పట్టణ కేంద్రంలో గురువారం న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. న్యాయవాదుల ఎన్నికల ఆఫీసర్‌గా సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ఆమనగల్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో సభ్యత్వం పొందిన 26మంది న్యాయవాదులు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి అండేకార్ యాదిలాల్ మరియు దుడ్డు ఆంజనేయులు పోటీలో ఉండగా ఆంజనేయులుపై అండేకార్ యాదిలాల్ ఘన విజయం సాధించారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి పదవికి ముక్తాల విజయ్ కుమార్ గౌడ్ మరియు ఏర్పుల రామకృష్ణ పోటీలో ఉండగా రామకృష్ణపై విజయ్ కుమార్ గౌడ్ ఘన విజయం సాధించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఏ. శేఖర్, సంయుక్త కార్యదర్శిగా మధు గౌడ్, కోశాధికారిగా ఎగిరిశెట్టి మల్లేష్, గ్రంథాలయ కార్యదర్శిగా గణేష్ గౌడ్, క్రీడా కార్యదర్శిగా సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా దేవేందర్ గౌడ్, సర్దార్ నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండవసారి గెలుపొందిన అధ్యక్షులు అండేకర్ యాదిలాల్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ లను న్యాయవాదులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులుగా గెలుపొందిన అండేకార్ యాదిలాల్ మాట్లాడుతూ ఆమనగల్ బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే న్యాయవాదుల సంక్షేమం, సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి జగన్, మల్లేష్ గౌడ్, జానకి రాములు, సూధకర్ రెడ్డిలతో పాటు న్యాయవాదులు తదితరులు ఉన్నారు..

# పెట్రోల్ సెగ: తప్పు ప్రజలది కాదు నిర్ణయాలు తీసుకునేవాళ్లదే!

**శేరిలింగంపల్లి, మార్చ్ 26 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నగరంలో పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న కిలోమీటర్ల కొద్దీ క్యూలు కనిపిస్తున్నాయి. రోజంతా ఆ రద్దీ ఉంటోంది. పోలీసులు సైతం క్యూలను కంట్రోల్ చేయడానికి రంగంలోకి దిగాల్సి వచ్చింది. దీంతో అసలు పెట్రోల్ కొరత లేదని అధికార యంత్రాగంం ప్రకటనలు చేస్తోంది. అయితే ప్రజల ఆందోళన కేవలం పుకార్ల వల్ల వచ్చిందని సరిపెట్టుకోవడం బాధ్యతారాహిత్యమే అవుతుంది. శ్రీలంక, పాకిస్థాన్ వంటి దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం జరుగుతున్నప్పుడు కూడా మన దగ్గర కనిపించని పానిక్ బయింగ్ ఇప్పుడు ఎందుకు మొదలైందో నిర్ణయాలు తీసుకునేవాళ్లు ఆలోచించాలి. స్టాక్ ఉందని మాటల్లో చెప్పడం కంటే, బంకుల్లో స్టాక్ బోర్డులు మాయమై పెట్రోల్ దొరుకుతుందనే నమ్మకాన్ని కలిగించడంలో యంత్రాంగం విఫలమైంది.

**ముందస్తు చెల్లింపుల ముప్పు**

పెట్రోల్ బంకుల మూతకు అసలు కారణం ఆయిల్ కంపెనీలు అంతర్గతంగా తీసుకున్న ఒక వింత నిర్ణయమని తెలుస్తోంది. గతంలో ఇంధనం సరఫరా అయిన రెండు మూడు రోజుల తర్వాత చెల్లింపులు చేసే వెసులుబాటు బంకులకు ఉండేది. కానీ, ఇప్పుడు ముందు డబ్బు కడితేనే స్టాక్ అనే నిబంధనను కఠినతరం చేయడంతో చిన్న బంకులు నగదు సర్దుబాటు చేసుకోలేక చేతులెత్తేశాయి. ఇలాంటి సున్నితమైన సమయంలో, క్షేత్రస్థాయి పరిస్థితులు అర్థం చేసుకోకుండా బుర్ర ఉన్నవారెవరైనా' ఇటువంటి నిర్ణయం తీసుకుంటారా అనేది ఎవరికైనా వచ్చే సందేహం. బంకులు మూసేస్తే ఆటోమేటిక్ గా పానిక్ రాక ఏమి వస్తుంది.

**అధికారుల వైఫల్యం -- ప్రజల ఇబ్బందులు**

స్టాక్ తెచ్చుకోలేక బంకులు మూతపడటంతో సహజంగానే ప్రజల్లో భయం మొదలైంది. ఒక బంకు మూతపడితే అది పది బంకులకు పాకి, చివరకు నగరం మొత్తం అలజడికి దారితీసింది. ఇది ప్రజలు సృష్టించుకున్న సమస్య కాదు.. పరిస్థితులను అంచనా వేయకుండా నిర్ణయాలు తీసుకున్న అధికారుల అసమర్థత వల్లే ఏర్పడిన సంక్షోభం. బంకుల వద్ద ట్రాఫిక్ జామ్ అవుతున్నా, ప్రజలు పనులు మానుకుని క్యూలలో



నిలబడుతున్నా.. కేవలం పుకార్లు నమ్మొద్దు అని ప్రకటనలు విడుదల చేయడం వల్ల ప్రయోజనం శూన్యం.

**మాటలు వద్దు.. సరఫరా పెంచండి**

ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఎన్ని వివరణలు ఇచ్చినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు. వారికి కావాల్సింది గంటల కొద్దీ ప్రసంగాలు కాదు.. బంకుల్లో నిరంతరాయంగా దొరికే ఇంధనం. వెంటనే ఆయిల్ కంపెనీలతో మాట్లాడి, చెల్లింపుల నిబంధనలను తాత్కాలికంగా పక్కనపెట్టో లేదా అదనపు కోటాను విడుదల చేసో బంకులను నింపాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. గంటల్లో పరిస్థితిని చక్కదిద్దకపోతే, ఈ కృత్రిమ కొరత మరింత తీవ్రమై నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు, సామాన్యుడి అదనపు భారానికి దారితీసే ప్రమాదం ఉంది.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి మార్చ్26 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని బదునాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది తోటపల్లి జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ పరమపదించారు. గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి గురువారం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం తమ ట్రస్ట్ ద్వారా రూ. 3వేల రూపాయలు అందించగా బదునాపూర్ గ్రామ 12వ వార్డు సభ్యులు నాయిని లక్ష్మీకాంత్ గౌడ్ రూ. 2వేల రూపాయలతో పాటు తలకొండపల్లి గ్రామ పంచాయతీ తరుపున రూ. 10వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ అధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య, ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్, వార్డు సభ్యులు ఈటమోని వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ హైదరాబాద్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం



26.03.2026 గురువారం నాడు సాయంత్రం నాలుగు గంటలకు జలసౌధ బిల్డింగ్ లో ఎర్రమంజిల్ హైదరాబాద్ టీజీవో జిల్లా బ్రాంచ్ అధ్యక్షులు ఎం.బి.కృష్ణ యాదవ్ అధ్యక్షతన జరిగింది కార్యదర్శి ఎం.ఎ.ఖాదర్ సమావేశాన్ని ప్రారంభించారు ఈ సమావేశంలో టీజీవో హైదరాబాద్ జిల్లా కార్యవర్గం. జిల్లా ఫోరం నాయకులు. మహిళా భాగం కార్యవర్గం పాల్గొన్నారు. 1. టీజీవో కేంద్ర సంఘం భవనానికి 600 చదరపు గజాల స్థలం కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రభుత్వ బాధ్యులకు టి.జి.వో హైద్రాబాద్ జిల్లా బ్రాంచ్ తరపున ధన్యవాదములు తెలిపారు.

2. అలాగే కేంద్ర సంఘం భవనానికి 600 గజాల స్థలం కేటాయింపుకై అహర్నిశలు కృషిచేసిన కేంద్ర సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారికి, జనరల్ సెక్రెటరీ బి.శ్యామ్ గారికి టీజీవో హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్, సెక్రెటరీ ఎం. ఎ.ఖాదర్ గారు ధన్యవాదాలు తెలిపారు.

3. టి జి వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ ఆఫీస్ బిల్డింగ్ కోసమై 1000 చదరపు గజాలు కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శుల ద్వారా ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది.

3. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని తీర్మానించడం అయినది.

4. హైదరాబాద్ లో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు వారానికి ఐదు రోజులు పని దినాలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయడం జరిగింది.

5. రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ జూగూ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీం ఇాూ పునరుద్ధరణ చేయాలని తీర్మానించినమైనది. ఇట్టి కార్యక్రమంలో టి. జి వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ వైస్ ప్రెసిడేట్స్ ఏ.రాజేందర్, డాక్టర్.కృపాల్ సింగ్, జాయింట్ సెక్రెటరీస్ డాక్టర్ క్రొత్త విద్యాసాగర్, మొహమ్మద్ గౌస్, డాక్టర్.సునీత జోషి, డాక్టర్. జె. రవికుమార్, పి. పిరయ్య, మంచాల రవీందర్, జి.శ్రవణ్ కుమార్ రెడ్డి, డాక్టర్. జి. గాయత్రి దేవి, డాక్టర్. అమరావతి యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బి.జ్యోతి, టి. వి.సరస్వతి, డాక్టర్. వి.సాయిబాబా, విజయ సారథి, తదితరులు పాల్గొన్నారు.

## అసత్యప్రచారాలు, పుకార్లను నమ్మవద్దు

**-ప్రతీ ఇంటికి గ్యాస్ సిలిండర్ అందజేస్తాం**



**శామీర్ పేట్, మార్చి 26, (ప్రజాజ్యోతి)** వంట గ్యాస్ పై వస్తున్న వదంతులు, పుకార్లను నమ్మవద్దని సివిల్ సప్లై అధికారులు ప్రజలకు, గ్యాస్ వినియోగదరులకు విజ్ఞప్తి చేశారు. గురువారం శామీర్ పేట్ లోని దత్తాత్రేయ భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద ఖాళీ గ్యాస్ సిలిండర్లతో వినియోగదారులు బారులు తిరడంతో సివిల్ సప్లై అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ కొరత లేదని ప్రతీ వినియోగ దారుడికి గ్యాస్ సిలిండర్ కచ్చి తంగా అందజేస్తామని నచ్చజెప్పారు. బుకింగ్ చేసుకున్న వినియోగదరులకు మాత్రమే గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్యానిక్ బుకింగ్ చేయవద్దన్నారు. ఒక్కసారి గ్యాస్ సిలిండర్ తీసుకున్న వినియోగదారుడు 35 రోజుల తరవాతనే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దన్నారు. ప్రతీ ఇంటికి గ్యాస్ సిలిండర్ కచ్చితంగా అందజేస్తామని భరోసా ఇచ్చారు.

## ఈసోర్ట్స్ నేషన్స్ కప్ జాతీయ జట్టు భాగస్వామిగా నాడ్విన్ గేమింగ్

**సోమాజిగూడ, మార్చి26 (ప్రజాజ్యోతి) :** గేమింగ్, ఈ స్పోర్ట్స్, యూత్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో గ్లోబల్ లీడర్‌గా కొనసాగుతున్న నాడ్విన్ గేమింగ్‌ను భారత్‌లో తమ అధికారిక జాతీయ జట్టు భాగస్వామిగా ఈ స్పోర్ట్స్ ఫౌండేషన్ (ఈఎఫ్) ఈ స్పోర్ట్స్ నేనషన్స్ కప్–2026 కోసం నియమించుకుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా దేశాల మధ్య జరిగే పోటీలు రియాద్ వేదికగా నవంబర్ 2 నుంచి 29వ తేదీ మధ్య జరుగనున్నాయని అన్నారు. గత దశాబ్ద కాలంగా దేశంలో ఈ స్పోర్ట్స్ గేమింగ్ అభివృద్ధిలో నాడ్విన్ గేమింగ్ చాలా కీలక పాత్ర పోషించిందన్నారు .ముఖ్యంగా జాతీయ పోటీల నిర్వహణ, పబ్లిషర్ లెడ్ సర్క్యూట్‌లను నిర్వహించడంతో పాటు ప్లేయర్లతో పాటు గేమింగ్ క్రియేటర్లు, భాగస్వాముల మధ్య వారధిగా వ్యవహరించిందన్నారు. అంతర్జాతీయ టోర్నీల్లో భారత్ సత్తా చాటేందుకు జాతీయ జట్టు భాగస్వామిగా నాడ్విన్ గేమింగ్ క్రీయాశీలక పాత్ర పోషిస్తున్నది. జట్టును నిర్మించడంతో పాటు పోటీ వాతావరణం కల్పించడం, గేమ్ టైటిల్స్‌కు అనుగుణంగా కోచ్‌లకు మద్దతుగా నిలువడం, పబ్లిషర్లతో సమన్వయం, ప్రపంచ వేదికలపై భారత ప్లేయర్లు దీటైన పోటీనిచ్చేందుకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. ఈ స్పోర్ట్స్ ఫౌండేషన్ గ్లోబల్ హెడ్ నిమిశ్ రౌత్‌తో పాటు నాడ్విన్ గేమింగ్ డైరెక్టర్ హన్స్ జాగ్నో.. ఈ స్పోర్ట్స్ ఫౌండేషన్ మీద ఒక ప్రకటనలో స్పందించారు. ఈ టోర్నీలో చెస్, పబ్‌జీ మొబైల్, రాకెట్ లీగ్, డోటా 2, వాలోరెంట్, కౌంటర్ స్ట్రైక్2, పబ్‌జీ బాటిల్‌గ్రౌండ్స్, ఫాటల్ ఫ్యూరీ, లీగ్ ఆఫ్ లెజెండ్స్, ట్రాక్‌మానియా, టామ్ క్లాన్సిస్ రెయిన్‌బో సిక్స్ సీజ్, ఈఏ స్పోర్ట్స్ ఎఫ్‌సీ 26, మొబైల్ లెజెండ్స్, బాంగ్ బాంగ్, హానర్ ఆఫ్ కింగ్స్, అపెక్స్ లెజెండ్స్ ఉన్నాయన్నారు.



## ధర్మబిక్షం ఆశయాల సాధనకు కృషి చేస్తాం

**- గౌడ్ సంఘం నాయకులు**

**- చేవెళ్లలో కామ్రేడ్ ధర్మబిక్షం 15వ వర్ధంతి**




**చేవెళ్ల, మార్చి 26(ప్రజా జ్యోతి):** ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు, గీతా పనివాళ్ల సంఘం జాతీయ అధ్యక్షుడు, సీపీఐ జాతీయ నేత కామ్రేడ్ ధర్మ బిక్షం 15 వ వర్ధంతిని చేవెళ్ల మండల కేంద్రంలోని శంకర్‌పల్లి చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. గౌడ్ సంఘం నాయకులు ఎం. సుధాకర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే. రామస్వామి, జిల్లా సీనియర్ నాయకుడు ఎం. ప్రభు లింగం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మ బిక్షం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మహానేత అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన యోధుడిగా ఆయన సేవలను గుర్తుచేశారు. గీతా కార్మికుల సంక్షేమం కోసం తాటి వనముల సొసైటీలకు ఐదు ఎకరాల భూమి కేటాయించి అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలని, 50 ఏళ్లు నిండిన గీతా కార్మికులకు పింఛన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే చేవెళ్ల కేంద్రంలో ధర్మ బిక్షం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# వర్షాకాలం సన్నద్ధతపై పోలీస్, జీహెచ్ఎంసీ సమన్వయ సమావేశం

**- నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు**



**హిమాయత్ నగర్, మార్చి26(ప్రజాజ్యోతి) :** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు పోలీస్, జీహెచ్ఎంసీ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఐపీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఐఏఎస్ ఆధ్వర్యంలో కన్వర్జెన్స్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించిన అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. వర్షాలు మొదలైన తర్వాత కాకుండా, ఇప్పటి నుంచే యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ పూడికతీత, పైప్‌లైన్ల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నగరంలో ప్రధానంగా గుర్తించిన టాప్ 10 వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద తక్షణమే పనులు ప్రారంభించి శాశ్వత పరిష్కారం చూపాలని, అలాగే ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు పటిష్టమైన మూతలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో పాదచారుల సౌకర్యార్థం ఫుట్ పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించడానికి ఒక సరైన ప్రణాళికను రూపొందించి, అమలు చేయాల్సిన అవసరముందన్నారు. రాత్రి వేళల్లో ప్రజా భద్రత కోసం స్ట్రీట్ లైట్లు సరిగ్గా పనిచేసేలా చూస్తూ, అవసరమైన చోట కొత్త లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారుల్లోని ఇంజనీరింగ్ లోపాలను సరిదిద్దాలని, నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**- రహదారుల అభివృద్ధికి 150 కోట్ల నిధుల కేటాయింపు : జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్**

- ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలకు ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా చూడటమే అధికారుల ప్రాథమిక బాధ్యత అని గుర్తుచేశారు. పోలీసు విభాగంతో కలిసి పనిచేస్తూ నగర మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామని, నగర సుందరీకరణతో పాటు రహదారుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రహదారుల అభివృద్ధికి సంబంధించి ప్రత్యేకంగా 150 కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు కమిషనర్ వెల్లడించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఒక్కో జోన్‌కు 25 కోట్ల రూపాయల చొప్పున ఈ నిధులను కేటాయించామని, వీటి ద్వారా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన పనులను చేపడతామని ఆయన వివరించారు.

**- ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పాదచారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత : సీపీ సజ్జనర్**

- అనంతరం నగర సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. రెండు విభాగాల మధ్య ఇలాంటి కన్వర్జెన్స్ సమావేశాలు జరగడం వల్ల క్షేత్రస్థాయి సమస్యలను అత్యంత వేగంగా పరిష్కరించవచ్చని అభిప్రాయపడ్డారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పాదచారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) డి. జోయల్ డేవిస్,ఐపిఎస్, డీసీపీలు అవినాష్ కుమార్, కాజల్, బి.కె. రాహుల్ హెగ్డేలతో పాటు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లు ప్రియాంక అలా, ముకుంద రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, జోనల్ కమిషనర్, చార్మినార్, జీహెచ్ఎంసీ, చంద్రకళ, జోనల్ కమిషనర్, శంషాబాద్, జీహెచ్ఎంసీ, మంగతాయారు, జోనల్ కమిషనర్, సికింద్రాబాద్, జీహెచ్ఎంసీ, శ్రీనివాస్, చీఫ్ సిటీ ప్లానర్ (ప్రధాన నగర ప్రణాళికాధికారి), జీహెచ్ఎంసీ, రత్నాకర్, చీఫ్ ఇంజనీర్ (ప్రధాన ఇంజనీర్), జీహెచ్ఎంసీ, ఉమాదేవి, సిటీ ప్లానర్ (నగర ప్రణాళికాధికారి), జీహెచ్ఎంసీ తదితర ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# గరికపాటి వ్యాఖ్యలపై దళిత సంఘాల ఆగ్రహం

**- మధ్యాహ్న భోజన పథకంపై అనుచిత వ్యాఖ్యలు ఖండన**



**అల్వాల్ మార్చ్ 26 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం పై ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఈ వ్యాఖ్యలను దళిత మరియు ప్రజాసంఘాలు ఘాటుగా ఖండించాయి. అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, గద్దర్ అభిమానుల సంఘం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం ఫ్రంట్, జజ్జనక కళా మండలి సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో గరికపాటి వ్యాఖ్యలను బాధ్యతారహితంగా అభివర్ణించాయి. పేద విద్యార్థుల పౌష్టికాహారం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక పథకం పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నాయి. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో తప్పుదారి పట్టించే అవకాశముందని, సంక్షేమ పథకాలపై అపోహలు సృష్టించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రజలకు మార్గదర్శకులుగా భావించే వ్యక్తులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించాయి. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన "నిజం ప్రతి రోజూ ప్రచారంలో ఉండాలి, లేకపోతే అబద్ధం నిజమై సమాజాన్ని నాశనం చేస్తుంది" అనే మాటలను వారు ఉదహరించారు.

**-- సి.యల్. యాదగిరి**
**అధ్యక్షులు, గద్దర్ అభిమానుల సంఘం**

# మల్కాజ్‌గిరిలో ఆస్తులపై వివాదం

**- వక్ఫ్ జాబితాలో 76 కాలనీలు.. 18 వేల కుటుంబాల ఆందోళన**

**అల్వాల్ మార్చ్ 26 (ప్రజా జ్యోతి)** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఆస్తి సమస్యలు అసెంబ్లీలో ప్రతిధ్వనించాయి. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గ పరిధిలోని సుమారు 384 ఎకరాల్లో ఉన్న 76 కాలనీలను వక్ఫ్ బోర్డు ఆస్తులుగా గుర్తించి, రిజిస్ట్రేషన్ శాఖ 2024లో 22–ఏ కింద నిషేధిత జాబితాలో చేర్చినట్లు ఆయన తెలిపారు. ఈ చర్యతో సుమారు 18 వేల ఇళ్ల యజమానులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రాపర్టీ టాక్స్ నంబర్లు ఉన్నప్పటికీ రుణాలు పొందడం, ఇళ్లను అమ్మడం, మార్టిగేజ్ చేయడం, అదనపు అంతస్తులు నిర్మించడం వంటి పనులు నిలిచిపోయాయని వివరించారు. పరిష్కారం లేక ప్రజలు కోర్టులను ఆశ్రయించాల్సి వస్తోందని, అనుమతుల కోసం లక్ష రూపాయల వం–కు ఖర్చు అవుతోందని తెలిపారు. ప్రస్తుతం కోర్టు ఉత్తర్వుల ఆధారంగానే రిజిస్ట్రేషన్లు



జరుగుతున్నాయని వెల్లడించారు. సంబంధిత భూములపై స్పష్టత ఇవ్వాలని, ఆస్తి లావాదేవీలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై మంత్రులు స్పందిస్తూ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం

### సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 26 (ప్రజాజ్యోతి)** నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, గీతా పని వారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత నేత కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం15వ వర్ధంతి వేడుకలను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అబ్దుల్లాపూర్మెట్ కేంద్రంలోని ధర్మ బిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం నిరుపేదల పక్షాన నిలబడి నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు. అనేక భూ పోరాటాల నిర్వహించి పేదలకు భూములు పంపిణీ చేశారన్నారు. ఫ్లోరిన్ ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందించాలని పార్లమెంట్ లో గలమెత్తారన్నారు. గీత కార్మికుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి వారి హక్కుల పరిరక్షణకు చట్టబద్ధ కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధర్మ బిక్షం విగ్రహాన్ని ట్యాంక్ బండి పై ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు నామకరణం చేయాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి అజ్మీర్ హరి సింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బబ్బురి మంజుల దేవేందర్ గౌడ్, మాజీ జెడ్పిసి బింగి దేవదాస్ గౌడ్, బాటసింగారం రైతు సేవ సహకార సంఘం మాజీ చైర్మన్ పురం యాదిరెడ్డి, అబ్దుల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ తోర్పునూరి ప్రవీణ్ కుమార్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బాత్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బార్ ఎన్నికలు ప్రశాంతం

### - అధ్యక్షునిగా పాటి మధుసూదన్ రెడ్డి విజయం
### - ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్, సెక్రటరీగా మల్లేష్





**చేవెళ్ల, మార్చి 26 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 151 ఓట్లు పోలవగా, దాదాపు 100 శాతం పోలింగ్ నమోదైంది. ఫలితాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పాటి మధుసూదన్ రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ (జనరల్)గా ఎన్. చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ (మహిళ)గా ఎన్. మాధురి గెలుపొందారు. జనరల్ సెక్రటరీగా పి. మల్లేష్ ఎన్నికయ్యారు. అదేవిధంగా జాయింట్ సెక్రటరీగా ఈ. రవీందర్ రెడ్డి, స్పోర్ట్స్ డ కల్చరల్ సెక్రటరీగా ఏ. ప్రభాకర్ రెడ్డి, ట్రెజరర్‌గా ఈ. జనార్దన్, లైబ్రేరియన్‌గా టీ. మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా బి. ఆనంద్, మహేష్, సుదర్శన్, ప్రవీణ్ రెడ్డి ఎన్నిక కాగా, మహిళా కోటాలో ప్రవీణ కే, మనీష ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎన్నికలు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా పూర్తవడంతో న్యాయవాదులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# అల్వాల్లో ఏప్రిల్ 1న చికెన్ షాపుల బంద్

### మార్జిన్ కోతపై యజమానుల నిరసన
### సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన తీవ్రం




**అల్వాల్ మార్చ్ 26( ప్రజా జ్యోతి)** అల్వాల్ చికెన్ కంపెనీలు విధించిన మార్జిన్ కోతకు నిరసనగా అల్వాల్‌లోని చికెన్ షాప్ యజమానులు ఏప్రిల్ 1న బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ మేరకు అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. బంద్ రోజున ప్రాంతంలోని అన్ని చికెన్ షాపులు, కంపెనీ అవుట్‌లెట్లు మూసివేయాలని యజమానులు నిర్ణయించారు. మార్జిన్ తగ్గింపుతో వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కంపెనీలు తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని అసోసియేషన్ ప్రతినిధులు హెచ్చరించారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి మల్కాజ్‌గిరి విద్యార్థులు ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పన

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ మార్చ్ 26 (ప్రజా జ్యోతి)** అల్వాల్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులకు శాసనసభ సందర్శన ప్రత్యేక అనుభవంగా మారింది. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 60 మంది విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర శాసనసభకు తీసుకెళ్లారు. ఇటీవల పాఠశాల సందర్శన సందర్భంగా అసెంబ్లీ నిర్వహణ, ప్రజాప్రతినిధుల పాత్రపై అవగాహన కల్పిస్తానని ఇచ్చిన హామీ మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు అసెంబ్లీ గ్యాలరీలో కూర్చొని సమావేశాల నిర్వహణను ప్రత్యక్షంగా వీక్షించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే విధానంపై విద్యార్థులకు స్పష్టత ఏర్పడింది. ఈ సందర్శనతో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సంగీత, రామదేవి, సబిత పాల్గొన్నారు. స్థానిక నాయకులు నేమురి శ్రీధర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, సురేష్, సురేష్ రెడ్డి, శరణగిరి, అమూల్, సాగర్, నరసింహ తదితరులు హాజరయ్యారు.



# అసెంబ్లీలో బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి



**ఉప్పల్ మార్చి 26 ప్రజా జ్యోతి** మేడ్చల్–మల్కాజ్గిరి కార్పొరేషన్ హెడ్‌క్వార్టర్స్‌ను ఉప్పల్‌లో ఏర్పాటు చేయాలి ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి రామంతాపూర్ లో కరెంట్ షాక్‌కు గురై మరణించిన 7 మంది కుటుంబాలకు సహాయం అందించాలి బాధిత కుటుంబాలకు ప్రకటించిన పరిహారం ఇవ్వాలి అసెంబ్లీలో ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి

# యెన్కెపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం

### అండర్ డ్రైనేజ్ పనులు మధ్యలోనే నిలిపివేత ప్రజల ఆవేదన
### బోనాల పండుగ ముందు అసౌకర్యాలు అధికారులపై విమర్శలు



**మొయినాబాద్ : మార్చ్ 25 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డులో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అండర్ డ్రైనేజ్ పైపుల పనులు మధ్యలోనే వదిలేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 20 రోజులుగా పనులు ఆగిపోయి ఉండటంతో రహదారులు తవ్వకాలు చేసి అలాగే వదిలేయడం వల్ల ప్రజలకు రాకపోకలు కష్టంగా మారాయి. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఏప్రిల్ నెలలో జరగనున్న బోనాల పండుగ సమీపిస్తున్న వేళ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. పండుగకు వచ్చే భక్తులకు కూడా తీవ్ర అసౌకర్యం కలగవచ్చని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనులను పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో పనులు ప్రారంభించి మధ్యలో వదిలేయడం సరైంది కాదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్ ప్రత్యేక దృష్టి సారించాలి చర్యలు తీసుకుని డ్రైనేజ్ పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని యెన్కెపల్లి ప్రజలు కోరుతున్నారు,

# మహావీర్ జయంతి వేడుకల ఏర్పాట్ల పనులను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**బోయిన్‌పల్లి, మార్చి 26 (ప్రజా జ్యోతి):** ప్రతి ఏటా చైత్ర మాసంలో జరుపుకునే భగవాన్ మహావీర్ జయంతి వేడుకలను ఈనెల 31వ తేదీన హైదరాబాద్ జైన్ కమ్యూనిటీ సంఘ్ సభ్యులు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ సొసైటీ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేపట్టారు. ఈ వేడుకల నిర్వహణలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించగా, గురువారం ఆయన ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌ను సందర్శించి జైన్ కమ్యూనిటీ సంఘ్ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అహింసను ప్రపంచానికి బోధించిన భగవాన్ మహావీర్ జయంతి వేడుకలను జైన్ కమ్యూనిటీ సభ్యులు భారీ స్థాయిలో నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం మినీ ఇండియా అని, అన్ని మతాలు, కులాల ప్రజలు ఇక్కడ సామరస్యంగా జీవిస్తున్నారని అన్నారు. జైన్ కమ్యూనిటీకి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చిన ఆయన, మహావీర్ జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని ఉన్న వారి ఆకాంక్షను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైన్ కమ్యూనిటీ సంఘ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీడియా సహకారం.. సామాన్యుడికి న్యాయం..

## గుడిమల్కాపూర్ మార్కెట్‌ను అజీజ్‌నగర్‌కు తరలించాలి

### - చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల మార్చి 26(ప్రజా జ్యోతి):** గుడిమల్కాపూర్ మార్కెట్‌ను చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌కు తరలించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కోరారు. అజీజ్‌నగర్‌లో ప్రభుత్వానికి చెందిన ఖాళీ భూమిలో మార్కెట్ ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. శంకర్‌పల్లి, మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్, నవాబ్‌పేట్ మండలాలకు చెందిన రైతులు మార్కెట్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మార్కెట్‌ను అజీజ్‌నగర్‌కు తరలిస్తే రవాణా సౌలభ్యం పెరగడంతో పాటు రైతులకు నేరుగా లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే యాదయ్య అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇన్‌స్పెక్టర్‌ను శాలువాతో సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**తలకొండపల్లి మార్చ్26 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో ఇటీవల నూతనంగా విధుల్లో చేరిన ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ అధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎస్సై శేఖర్‌ను కూడా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్,దేవుని పడకల్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంజయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి రవి,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,వార్డు సభ్యులు స్వామి గౌడ్,జాల జంగయ్య, కుమ్మరి రవి,పద్మ ఆంజనేయులు,శ్రీశైలం,విజయ్,సాయిరాం,మల్లేష్ తదితరులున్నారు.

## ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల ఆందోళన -- పరిగి బస్టాండ్ వద్ద ఉద్రిక్తత



**పరిగి, మార్చి 26 (ప్రజా జ్యోతి):** పరిగి నియోజకవర్గంలోని రాపోల్, కాడ్లపూర్ గ్రామాలకు చెందిన రైతులు ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణకు వ్యతిరేకంగా గురువారం పరిగి బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో 1200 ఎకరాల సాగుభూమిని స్వాధీనం చేసుకోవద్దంటూ రైతులు నిరసన వ్యక్తం చేశారు.పంటలు పండే తమ భూములను తీసుకోవద్దని రైతులు పోలీసులను వేడుకుంటూ కాళ్లపై పడిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్న, మహిళలను కూడా పట్టించుకోకుండా పోలీసులు తోసివేశారని రైతులు ఆరోపించారు.భూసేకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు.



### - గోపి స్కూల్ విద్యార్థి సూరజ్ కుమార్ మృతి ఘటన..
### - న్యాయం సాధన బిఆర్ఎస్ నేత గోగికార్ శివకుమార్ పోరాటం ఫలితం..



**కాప్రా, మార్చి 26 (ప్రజాజ్యోతి):** వాసవి నగర్ కాలనీలోని గోపి స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోయిన 9వ తరగతి విద్యార్థి సూరజ్ కుమార్ (14) కుటుంబానికి ఎట్టకేలకు న్యాయం చేకూరింది. ఈ ఘటనలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా చూపిన చొరవ, అలాగే బిఆర్ఎస్ నాయకుడు గోగికార్ శివకుమార్ పట్టుదలతో సాగించిన పోరాటం కీలక పాత్ర పోషించాయి. వార్తను ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా సూరజ్ కుమార్ మృతి చెందిన వెంటనే ఈ ఘటనపై మీడియా వేగంగా స్పందించి, బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న అన్యాయాన్ని సమాజానికి చాటిచెప్పింది. మీడియా అండతో ఈ ఘటనపై ప్రజల్లో అవగాహన పెరిగి, ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తీసుకురావడం సాధ్యమైందని గోగికార్ శివకుమార్ పేర్కొన్నారు. మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ధర్నా ఫలితంగా చర్యలుశివకుమార్ ఆధ్వర్యంలో గోపి స్కూల్ ముందు నిర్వహించిన భారీ ధర్నాకు మీడియా విస్తృత కవరేజ్ ఇవ్వడంతో యాజమాన్యం దిగివచ్చింది. ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంకేవలం కేసు నమోదుతోనే ఆగకుండా, ఆర్థికంగా బలహీన స్థితిలో ఉన్న బీసీ కుటుంబం మరింత ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ? 3 లక్షల ఆర్థిక సహాయం అందేలా గోగికార్ శివకుమార్ చొరవ తీసుకున్నారు. ఈ సహాయం కుటుంబానికి కొంత మేర ఊరటనిచ్చింది. బలహీన వర్గాల పక్షపాతిగా శివకుమార్ఈ సందర్భంగా గోగికార్ శివకుమార్ మాట్లాడుతూ, "బలహీన వర్గాల పిల్లలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించను. మీడియా సహకారం, ప్రజల ఐక్యత వల్లే ఈ రోజు సూరజ్ కుటుంబానికి న్యాయం సాధ్యమైంది. భవిష్యత్తులో కూడా బాధితులకు నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని స్పష్టం చేశారు. ఈ ఘటన మరోసారి సమాజంలో మీడియా శక్తిని, ప్రజల ఐక్యతను మరియు న్యాయం కోసం పోరాడే నాయకత్వం అవసరాన్ని గుర్తుచేసింది.

## కుషాయిగూడ పీహెచ్‌సీలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం..

### '99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహణ
### 384 మందికి ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ..



**కాప్రా, మార్చి 26 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా జమ్మిగడ్డలోని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో గురువారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి నియోజకవర్గ వ్యాప్తంగా విశేషస్పందన లభించింది. ప్రముఖ వైద్యుల సేవలుఈ శిబిరంలో ప్రభుత్వం తరపున వివిధ విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని రోగులకు ఉచితంగా సేవలు అందించారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక నిపుణుల బృందం అందుబాటులో ఉండడం విశేషం. స్త్రీ ప్రసూతి నిపుణులు: డాక్టర్ శివరంజని శ్వేత, డాక్టర్ ఎస్. మానస, డాక్టర్ బి. శ్వేత, డాక్టర్ సమ్రీన్, డాక్టర్ చంద్రప్రియ, డాక్టర్ లలిత గర్భిణీ స్త్రీలకు మరియు ఇతర మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఆర్థోపెడిక్ విభాగం: ఎముకలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వృద్ధులకు మరియు ఇతర రోగులకు నిపుణులు చికిత్స అందించారు. పిల్లల వైద్యం: పెడియాట్రిషన్లు చిన్నారుల పెరుగుదల, పౌష్టికాహారం మరియు ఇతర ఆరోగ్య సమస్యలను పరిశీలించారు. కంటి ఒ దంత వైద్యం: ఆఫ్తాల్మాలజిస్టులు కంటి పరీక్షలు నిర్వహించగా, డెంటల్ వైద్యులు పళ్ల సమస్యలపై అవగాహన కల్పించి చికిత్స అందించారు. 384 మందికి లబ్ధిఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. కుషాయిగూడ, జమ్మిగడ్డ మరియు పరిసర ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 384 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి తెలిపారు. ప్రజల హర్షంస్థానికంగా నిపుణులైన వైద్యులు అందుబాటులోకి వచ్చి సేవలు అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య బృందం ఈ సందర్భంగా కోరింది. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతిబింబించింది.



## రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగ్ సిస్టమ్

### -ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
### -తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య.



**తాండూరు మార్చ్ 26 ప్రజా జ్యోతి:-** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డిఫెన్సివ్ డ్రైవింగ్ సిస్టమ్ ను అమ్ములు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసిందని తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అలైవ్ అర్రైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ యంత్రాంగం రోడ్డు భద్రతపై వాహనదారులకు విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని చెప్పారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు గురువారం రోజు డిఫెన్సివ్ డ్రైవింగ్ అవేర్‌నెస్" (రక్షణాత్మకమైన డ్రైవింగ్) పై సబ్ డివిజన్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థులు, వాహనదారులు, డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై పోలీసు అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ (పీపీటి ) కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిదంగా ప్రతి ఒక్కరూ కూడ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే "అలైవ్ – అర్రైవ్" లక్ష్యం దిశగా అడుగులు వేస్తామని చెప్పారు.రోడ్డుపై వాహనాన్ని నడిపేటప్పుడు కేవలం మన జాగ్రత్తపై మాత్రమే కాకుండా, ఎదుటివారు చేసే పొరపాట్లను ముందే గ్రహించి ప్రమాదం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించడమే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అని పేర్కొన్నారు. వేగ పరిమితిని పాటించడం, సీట్ బెల్ట్ వాడటం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పై ప్రాథమిక బాధ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ముఖ్యంగా మలుపుల వద్ద, వర్షం పడే సమయంలో రాత్రి వేళల్లో వాహనంపై పూర్తి నియంత్రణ కలిగి ఉండాలని సూచించారు. యువత,విద్యార్థులు ఉత్సాహంతో అతివేగంగా వాహనాలు నడిపి తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి రానివ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు సిబ్బంది ప్రజలు వాహనదారులు డ్రైవర్లు ఉన్నారు.

# జిల్లాలో అక్షరాస్యత పెంపు లక్ష్యంగా ఉల్లాస్ అమ్మకు అక్షరమాల

**- మార్చి 29న ఎంపిక చేసిన కేంద్రాలలో పరీక్షలు**

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 26(ప్రజా జ్యోతి): జిల్లా వ్యాప్తంగా అక్షరాస్యత పెంపు లక్ష్యంగా 'ఉల్లాస్--అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎన్ఏటి , ఎన్ఐఓఎస్ పరీక్షలను మార్చి 29, 2026న నిర్వహించనున్నారని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో ఎంపిక చేసిన కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్నాయి. జిల్లాలోని 20 మండలాల పరిధిలో 566 గ్రామపంచాయతీలలో ఈ పరీక్షలు నిర్వహించబడతాయి. గ్రామ స్థాయిలో వీవోఏ ఆధ్వర్యంలో నిర్వహణ జరుగుతుండగా, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలకులుగా వ్యవహరించనున్నారు. మున్సిపాలిటీల్లో మెప్మా ఆధ్వర్యంలో పరీక్షలు జరుగుతాయి.పరీక్ష కేంద్రాలుగా ప్రభుత్వ పాఠశాలలు, అంగ న్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, మహిళా శక్తి భవనాలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా మొత్తం 20,451 మందిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దడం లక్ష్యంగా



పెట్టుకున్నారు. పరీక్షకు హాజరుకావాలనుకునే అభ్యర్థులు ముందుగానే తమ నమోదు (రిజిస్ట్రేషన్) పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిం చారు. ఈ కార్యక్రమాన్ని డీఆర్‌డీఓ, ఎస్ఈఆర్‌పీ, మెప్మా, జిల్లా వయోజన విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత అధికారులు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# నావంద్గి సొసైటీ సర్వసభ సమావేశం

**సొసైటీ ద్వారా మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తాం**

**పిఐసి రామచంద్రరావు**



బషీరాబాద్ మార్చి 26 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండలం కేంద్రంలో నవాంద్గి సొసైటీ కార్యాలయంలో గురువారము సర్వసభ సమావేశం నిర్వహించారు ఈ సమావేశాన్ని పిఐసి (స్పెషల్ఆఫీసర్ )రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ లాభాల బాటలో సాగుతుందని తెలిపారు. సొసైటీకి సంబంధించిన లాభనష్టాలు గురించి తెలపడం జరిగింది. ఈ సంవత్సరం అంచనా బడ్జెట్ నిర్ణయించడం, దీర్ఘకాలిక రుణాల గురించి చర్చించడం జరిగింది. సొసైటీ సభ్యుల సహకారంతో సొసైటీ అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు రైస్ మిల్లు ఈసంవత్సరంలోనే అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. సొసైటీ కార్యాలయం పక్కన ఉన్న షెడ్డును మినీ ఫంక్షన్ హాల్ గా మార్చి ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి సి సి లక్ష్మీనారాయణపూర్ బ్యాంక్ మేనేజర్ రాములు, సీఈఓ వెంకటయ్య, సొసైటీబ్యాంక్ సిబ్బంది రాజశేఖర్, బందెప్ప, ఫారుక్, నరేష్, తూకరాం వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక మతపరమైన ఘటనలకు అడ్డుకట్ట - పోలీసులకు ప్రత్యేక శిక్షణ

**- జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా**





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 26(ప్రజా జ్యోతి):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, ఆకస్మికంగా తలెత్తే మతపరమైన సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక "యాంటీ డిసెక్రేషన్ డ్రిల్" శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ సిబ్బంది పాల్గొన్నారు. అల్లర్ల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలు, సామాజిక మాధ్యమాల్లో వదంతులను అరికట్టే విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాక్ డ్రిల్‌లో గుంపులను నియంత్రించడం, పరిస్థితిని అదుపులోకి తెచ్చే విధానాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసుల సమయస్ఫూర్తి శాంతిభద్రతల పరిరక్షణలో కీలకమని, ఇలాంటి శిక్షణలు సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి రాములు నాయక్, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, డిసీ ఆర్ బి డి ఎస్ పి జానయ్య, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్, తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య, ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్, సిఐలు ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నాం

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి

**10 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

**సర్పంచ్ సావిత్రమ్మ,**

**ఉప సర్పంచ్ నాగేష్**

**సొసైటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**




**బషీరాబాద్ మార్చి 26 ప్రజా జ్యోతి** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని సర్పంచ్ సావిత్రమ్మ, ఉప సర్పంచ్ నగేష్ నవాంద్గి సొసైటీ మాజీ డైరెక్టర్ గోటిగా శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలం గొట్టిగ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ( ఉపాధి హామీ పథకం) నిధులతో 10 లక్షల సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మెయిన్ రోడ్డు నుంచి గోటిగా గ్రామంలో లోపలికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉండేది తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి అడిగిన వెంటనే 10 లక్షల సిసి రోడ్డు నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో ఇంకా కావాల్సిన నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధిలో ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబర్స్ , గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో భూగర్భ జలాల పరిరక్షణపై వర్క్‌షాప్



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 26(ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ఆధ్వర్యంలో నేషనల్ ఆక్విఫర్ మ్యాపింగ్ 2.0 ప్రాజెక్ట్ పూర్తి సందర్భంగా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి భూగర్భ జలాల పరిరక్షణ అత్యవసరమని పేర్కొన్నారు. నీటి వినియోగం పెరగడం, వర్షపాతం అసమానతల వల్ల భూగర్భ జల మట్టాలు తగ్గుతున్నాయని తెలిపారు. ప్రజలు, రైతులు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ చెక్‌డ్యామ్‌లు, పర్కొలేషన్ ట్యాంకులు, రీచార్జ్ నిర్మాణాల ద్వారా జల మట్టాలు పెంచవచ్చని చెప్పారు. అలాగే వ్యవసాయంలో డ్రిప్, స్ప్రింక్లర్ వంటి మైక్రో ఇరిగేషన్ పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని భూగర్భ జలాల సంరక్షణపై సూచనలు చేశారు. జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వర్షపు నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

# కొత్తపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకానికి విరాళం

**చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్**

**అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య**

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 26 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో భాస్కర్ పంతులు ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటకంలో శ్రీ రేణుక ఎల్లమ్మ, జమదగ్నిమునితో ఐదవ రోజు రాత్రి కళ్యాణ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గ్రామాలలో అంతరించిపోతున్న వీధి నాటక కళాబృందాలను చూసి తన వంతు సహాయంగా కొంత విరాళం కొత్తపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ వీధి నాటక భజన భక్తులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి భజన భక్తులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల పత్రికా మిత్రులు విజయ్,కుమార్,కొత్తపల్లి స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,గ్రామ యువకులు రఘు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది,



# ‘డిఫెన్సివ్ డ్రైవింగ్’ అవగాహన...

## - రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి: డీఎస్పీ శ్రీనివాస్





**పరిగి, మార్చి 26 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ‘డిఫెన్సివ్ డ్రైవింగ్’పై పరిగి సబ్‌డివిజన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన “అలైవ్-అర్రైవ్” కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పరిగి, చెంగోముల్, కుల్కచెర్ల, దోమ, కోడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థులు, వాహనదారులు, డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గర్ల్స్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ తుంకుల్‌గడ్డ, కేశవ రెడ్డి స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలు తదితర ప్రదేశాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.పోలీసు అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా రోడ్డు ప్రమాదాల కారణాలు, నివారణ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ, వాహనం నడిపేటప్పుడు ఇతరుల పొరపాట్లను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా వ్యవహరించడమే డిఫెన్సివ్ డ్రైవింగ్ అని తెలిపారు.వేగ పరిమితిని పాటించడం, సీట్‌బెల్ట్, హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్‌కు కట్టుబడి ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ముఖ్యంగా మలుపులు, వర్షాకాలం, రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత అతివేగం వల్ల ప్రాణాపాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మున్సిపల్ సాధారణ సమావేశం




**కొడంగల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :** పురపాలక సంఘం కోడంగల్ కౌన్సిల్ సాధారణ సమావేశము తేది. గురువారం ఉదయం 11.30 గంటలకు చైర్మెన్ నందారం ప్రశాంత్ గుప్త అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశమునకు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి కే.వెంకట్ రెడ్డి, ముఖ్య అతిదిగా హాజరైనారు . కౌన్సిల్ అజెండను సవివరముగా కౌన్సిల్ సభ్యులకు వివరించి ఆమోదించుకోవడం జరిగినదని సమావేశమునకు వైస్ చైర్ పర్సన్ శంకర్ నాయక్ మరియు వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ కమీషనర్ శ్రీ. బి.బలరాం నాయక్, వివిధ కార్యాలయంల అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగిందని మున్సిపల్ అధికారులు తెలిపారు .

# పరిశోధకులు నైతికత పాటించాలి

## ముఖ్య వ్యక్తులుగా పాల్గొన్న డాక్టర్ పి శివకుమార్ సింగ్ , డాక్టర్ పర్వతాలు :







**కొడంగల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోడంగల్ లో ఈరోజు కళాశాల వృక్షశాస్త్ర మరియు ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన “ఎక్స్ ప్లోరింగ్ ఇంటిగ్రేటెడ్ అప్రోచెస్ ఇన్ రీసెర్చ్ మెథడాలజీ” అను అంశంపై ఒక్క రోజు రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా పాలమూరు విశ్వ విద్యాలయానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. పి. శివకుమార్ సింగ్ మరియు ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్ కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె. పర్వతాలు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఫండమెంటల్స్ అఫ్ రీసెర్చ్ మెథడాలజీ, ఇంటిగ్రేటెడ్ అండ్ ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్ అప్రోచెస్, డేటా కలెక్షన్ అండ్ ఎనాలిసిస్ మరియు అకాడమిక్ రైటింగ్, ప్లేజియరిజం అండ్ రీసెర్చ్ ఎథిక్స్ అను నాలుగు ఉప అంశాలతో నాలుగు సెషన్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా. పర్వతాలు మాట్లాడుతూ పరిశోధన అంశం ఎంపిక, పరిశోధన పద్ధతులు, పరిశోధనలో అంతర్విభాగీయ పద్ధతులపై ప్రసంగించారు. విద్యార్థులు ప్రపంచ స్థాయి పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డా. పి. శివకుమార్ సింగ్ డేటా సేకరణ పద్ధతులు మరియు విశ్లేషణ, పరిశోధనా పత్రాల ప్రచురణ, ప్లేజియరిజం గూర్చి వివరిస్తూ పరిశోధకులు నైతికత పాటించాల్సిన అవసరం ఎంతో ముఖ్యమన్నారు. పరిశోధనా పత్రాలను ప్రచురించే సమయంలో ప్రిడేటరీ జర్నల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, వర్క్ షాప్ కన్వీనర్స్ టి. రాంబాబు మరియు డా.ఆర్. శ్రీనివాస్, డా. ఇ.సోమ్లా, యం.హరిప్రియ, రాష్ట్రం లోని వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, కళాశాల ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలకిషన్ తోతల జ్ఞాపకార్థం

## హనుమాన్ దేవాలయానికి వంట సామాగ్రి అందజేత




**బషీరాబాద్ మార్చి 26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయానికి కీర్తిశే శ్రీ బాలకిషన్ తోతల జ్ఞాపకార్థముగా వంట సామాగ్రిని అందజేశారు. శాంతి బాయి కుమారులు ఓం ప్రకాష్ తోతల, గోపాల్ దాస్ తో తల, శ్యాంసుందర్ తోతల, రాజు తోతల, ఒక లక్ష రూపాయలు వంట సామాగ్రి (వంట బోగోనాలు స్టవ్, టేబుల్ ,వాగేరా) గురువారం రోజు దేవాలయ కమిటీ వారకు అందజేశారు. ఇట్టి వంట సామాగ్రిని అందజేసినందుకు ఓం ప్రకాష్ తోతుల కుటుంబ సభ్యులకు దేవాలయ శాశ్వత ధర్మకర్త మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణ రావు మహారాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి లిట్టు రాఘవేందర్ సిద్ధార్థ, నాగేంద్రయ్య, రాందాస్, సాబన్న ,రాము నాయక్, రాఘవేందర్, ప్రశాంత్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ నంది అవార్డు అందుకున్న నవీన ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ రాజ్ ముదిరాజ్




**కొడంగల్ మార్చి 26 ప్రజా జ్యోతి న్యూస్ :**

ఉజ్వల సామాజిక స్వచ్ఛంద సేవ సంస్థ హైదరాబాద్ వారిచే శ్రీ పరాబవ నామ సంవత్సర ఉగాది నంది అవార్డ్స్ పురస్కారాలు హైదరాబాదులోని శ్రీ త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలో కొడంగల్ నవీన ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజుకు ఉగాది స్వర్ణనంది అవార్డు ముఖ్యఅతిథులు శ్రీ దైవాజ్ఞ శర్మ సంఖ్యాశాస్త్ర నిపుణులు ,డాక్టర్ శ్రీ శివ నరసింహ స్వామి కేరళ ప్రముఖ జ్యోతిష్యులు, శ్రీ మురళీధరన్ నంబత్రి కేరళ, వారి చేతి మీదుగా జాతీయ విద్యా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ డివి. నరేష్ రాజ్ కు అందజేశారు . ఆయన చేస్తున్న వివిధ రకాల విద్య సేవలు గుర్తించి ఈ ఉగాది స్వర్ణానంది అవార్డు అందజేశామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి లక్ష్మి వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష ,ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు, ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజు గారిని అభినందించారు.

